# విషాదాంతం

దామెర్ల

ఊరంత మాటుమణిగింది. నేను మాత్రం ఏదో వూహించుకొంటూ ఒక కథను వ్రాసుకొంటున్నాను. ఆ కథ చాల విచిత్రంగా వుంటుంది. ఆ కథ అప్పటి కప్పుడు ఎందుకు తోచిందో చెప్పలేను -

ఇంతలో ఏవో, కేకలు, పెడబొబ్బలు వినవచ్చాయి. అవి ఏమిటో అర్థం కాలేను. నేను మాత్రం స్థిరత్వాన్ని ఏర్పరచుకొని, నా పనిని నేను కానిచ్చుకొంటూ ఉన్నాను. కాని అంతకంతకు శబ్దాలు ఎక్కువవుతున్నాయి.

అవి అమావాశ్య వచ్చే దినాలు. మా పట్నం కార్పొరేషన్ వారు ఎలెక్ట్రిక్ దీపాలను రాత్రి పదిన్నర గంటలకే ఆర్పేస్తారు. నక్షత్రాలు మాత్రం కొంచెం మినుకు మినుమని మెరుస్తున్నాయి. ఇంతరాత్రి వేళ వీళ్లు గోలచేస్తూ ఎందుకు పెడుతున్నారో తెలియదు. ఇంతలో . ......

“శర్మగారి అమ్మాయి చచ్చిపోయిందట్రా” అని కొందరు

“శర్మగారి అమ్మాయి లేచిపోయిందన్నారు కాదురా!” అని కొందరు

“చావటానికి తగినంత కారణం ఎందుకు వచ్చిందిరా” అని కొందరు

“గుడిసేటి బ్రతుకులకు చావడం కూడా ఎందుకురా” అంటూ కొందరూ.

ఇంకా ఇలాగే వారి వారి ప్రవృత్తులను వెళ్ళబుచ్చుకొంటూ, పగ్గాలు, లైట్లు వగైరాలు. పట్టుకొని నడక సాగిస్తున్నారు. ఇవన్నీ వింటూ, చూస్తుండేసరికి నాకేమి అవగాహనకాలేదు — నా కథ చిగురుకొచ్చేసరికి ఎలా “అఖరు” చెయ్యాలో అసలు అర్థం కాలేదు. ఈగోల అంతకంతకు అధికమవడం మొదలు పెట్టేసరికి నాహృదయమంతా అదోవిధమైన భయదావ్ర తాన్ని ఆకర్షించింది........... ఇంకా ఇలాగే ఎన్నెన్నో విధాలుగా జరిగింది ............

కథను పూర్తిచేద్దామని కలం తీశాను — కాని అది నిష్ప్రయోజనం - ఏమి వ్రాయాలో తెలియదు. కథ ఏమిటో తెలియదు. ముగింపు ఎల్లా చేయాలో అసలే తెలియదు

కలం కాగితాల్ని అచ్చటే విడిచిపెట్టేసి, వీధివైపుకు తాళంవేసి, కాళ్ళకి బుద్ధిచెప్పా! -

వెళ్లిన వారందరు ఒక పాడునూతి దగ్గరకు చేరారు. అది మా పేటకి, నాలుగు ఫర్లాంగుల దూరంలో వుంటుంది. దానిని పాడునుయ్యని, దెయ్యాలు, భూతాలు నిరంతరం వికటాట్టహాసంతో తాండవమాడుతాయని ప్రతీతి. దానికి సాయం నీళ్లుకూడా ఎవరు వాడరు.

నేనుకూడ ఆ గమ్యస్థానాన్ని చేరాను. అచ్చట ఉన్నవారు కొందరు కలసి శవాన్ని ఒక దానిని బయటకు లాగారు. ఆ శవాన్ని చూచినవారిలో ‘ముప్పాతిక మూడుపాళ్లు’ వారి అవివేకత్వాల్ని వారివారి ముఖాలలో తెలియపరచుకొనుచూ అలాగే నిలబడిపోయారు.

అది ఏమిటంటారేమో?

కరణాలకూ, మునసబులకూ వంశపారపర్యంగా ఉద్యోగాల్ని ఎల్లా ఇస్తుంటారో, అలాగే ఒక కుటుంబంలో ఎవరికైనా వ్యభిచారివృత్తి వుందంటే, ఆకుటుంబానికి సంబంధించిన మానవకోటికందరికివీ ఆ వంశసాంప్రదాయాన్ని అందజేస్తుంటారు —

శర్మగారికి ఇద్దరు కూతుళ్ళు, ఆయనగృహంలో నిరంతర దరిద్రదేవత తాండవ మాడుతూ ఉంటుంది.

పెద్దకూతురికి వివాహమయింది కాని భర్త ఎంచేతనో వదిలివేశాడని చెప్పుకుంటూ ఉంటారు

ఎంత నిజమో, అబద్ధమో గాని, ఆమెకి వ్యభిచారవృత్తి కూడా వుందని చెబుతారు — ఒకట్టి మాత్రం చెబుతా! రకరకాలయిన మనుష్యులు వారి ఇంటికి వస్తూపోతుంటారు.

చిన్నకూతురు పెద్దదయింది. వివాహం చెయాలని నిశ్చయించుకొని, ఒక వంట కూటివాని దగ్గర రెండువందల రూపాయలు పుచ్చుకొని వివాహం చేశారు. ఏబది సంవత్సరాలు కలిగిన యువకునికి, వంటవాడికి, పదహారు సంవత్సరాలు కలిగిన యువతినిచ్చి వివాహం చేసారంటే ఎంత సమంజసంగా ఉంటుందో మీరే ఆలోచించుకోండి —

ఇష్టంలేని వివాహం చేసుకొంటే ఏవిధంగా ఉంటుందో మీరే ఆలోచించుకోండి. అందులో ఇది ఇరువదవశతాబ్దం... ........

వివాహం జరగగానే కార్యంకూడా అయిపోయింది. అమ్మాయి అత్తవారింటికి వెళ్లింది కాపరానికి. ఆమరుసటిరోజే ఆఇంట్లోంచి మాయమైంది. తల్లిదండ్రులకు అసలే తెలియదు. లోకులు కాకులై కూస్తూఉంటారన్న సార్థక నామాన్ని సార్థకం చేసుకొన్నారు.

"పెద్దదానిలాగే లేచిపోయి ఉంటుంది వాడితోను వీడితోను తిరిగిఎప్పటికో తల్లిదండ్రుల దగ్గరకు వస్తుంది......" అంటూ ఎవరికివచ్చినట్లు వారు లేనివి ఉన్నవి కల్పించి అనడం మొదలు పెట్టారు.

తండ్రికి ఏంచెయ్యాలో తెలియలేదు. అల్లుడు ఇంటికివెళ్ళి కుమార్తెను ఏమిచేశావని అడిగాడు.. అతనిదూకుడుచూస్తే కొడతాడేమో అనిపించింది. అప్పుడే కనబడిన ఉత్తరాని తీసిచేతికిచ్చాడు.

ఇలావుంది......

ప్రియమైన భర్తకు......................

వ్రాయునది,

"క్షమించాలి. ఇష్టంలేని వివాహం చేశారు. ప్రేమతో చేయనటువంటి కాపరాన్ని చేసేకంటె ప్రపంచాన్ని విడిచిపోవడమే మంచిదని నేను ఈపనికి పాల్పడ్డాను. నేను మరణించేచోటుకూడ దానిలో వ్రాయబడింది. మీమీదకు ఏదైన ఆపద వచ్చినతార్కాణంగాఈవుత్తరాన్నిచూపించండి"

ఇట్లు

.........

ఉత్తరాన్నిచదివి ఆపాడు నూతిదగ్గరకు రాత్రి పదకొండున్నర గంటలకు వెళ్ళాడు. అప్పటికి వారినివిడిచి 4 రోజులవుతుంది. ఆవుత్తరం అప్పటివరకు కనబడలేదు. ఎవరిమటుకు వారు ఆమాయకత్వంగా పూరుకున్నారు. పూరంతా ఈ సంగతి తెలిసిపోయింది. కాకులైకూసినవారందరు ఆమెచేసిన సాహసానికి ఆశ్చర్యపడ్డారు. కిక్కురుమనకుండా, వెళ్ళిపోయారు.........

ఈదృశ్యాన్ని చూచేసరికి ముళ్లమీద నుంచున్నట్టనిపించింది. కాలుతీసి కాలు పెట్టలేకపోయాను. ఒళ్లంతా చెమటతో నిండిపోయింది. కండ్లు పచ్చపడ్డాయి. కొంతసేపటికి మనస్సును దృఢపరచుకొని జాగ్రత్తగా గమ్యస్థానాన్ని చేరుకున్నాను-

నేనుచెప్పిన చిత్రవిచిత్రమైన కథ, అప్పటికప్పుడు వూహించినటువంటిది, ముగింపు చేయడానికి ఆటంకాలు వచ్చినటువంటి కథను, ముగింపు ఎలా చెయ్యాలో తెలియనటువంటి కథను విషాదంతో పూర్తిచేశాను —


ఉబ్బసము
శాశ్వతముగా
నయమగును
ఇరువది ఎనిమిది సంవత్సరములనుంచి
వైద్య ప్రసిద్ధిగాంచిన శాస్త్రోక్తమగు
ఉబ్బస నివారిణి.
పురోహిత్ శ్వాసహరి
మంచి కెమిస్టులవద్దను, తయారు
చేయువారివద్దను 3 టా 6 టా
12 డోసుల సీసాలు రు 3/8/-
రు 6/ రు 10/- లకు లభించును

డాక్టరు-పురోహిత్ ఫార్మసి
కొల్హాపూరు (యమ్.యస్.యమ్. రైల్వే)